విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

ముఖ్యమంత్రిని కలిసిన గుంటక

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఈబీసీ నేస్తం ప్రారంభోత్సవానికి బుధవారం మార్కాపురం వచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ప్రకాశం జిల్లా జడ్పీటిసి సంఘం అధ్యక్షులు, వెలిగండ్ల జడ్పీటిసి గుంటక తిరుపతిరెడ్డి ప్రత్యేకంగా కలసి శుభాకాంక్షలు తెలియ జేశామని తెలిపారు. ఆయన మాట్లాడుతూ వెలిగండ్ల మండలంలోని బల్లవరం, నర్సిమంబాపురం, పెరుగుపల్లి నూతన రోడ్లు నిర్మించేందుకు చొరవ చూపాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్ పురం ఎంపీటీసీ జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసిన జెడ్పీటీసీ దద్దాల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని హనుమంతునిపాడు మండల జెడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వైయస్సార్ ఈబీసీ నేస్తం రెండో విడత నిధులు విడుదల కార్యక్రమం బుధవారం మార్కాపురం పట్టణంలోని నిర్వహించడం జరిగింది. ముందుగా దద్దాల నారాయణ హెలిప్యాడ్ వద్ద సీఎం జగన్మోహన్‌రెడ్డికి స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన ఈబీసీ నేస్తం బటన్ నొక్కి నిధుల విడుదల బహిరంగ సభలో సీఎంతో కలిసి పాల్గొన్నారు.

బీజేపీ విధానాలను వ్యతిరేకించి దేశాన్ని రక్షించండి

- 14 నుంచి 30 వరకు సీపీఐ, సీపీఎం ప్రచార భేరి
- నేడు ఒంగోలులో ప్రారంభ సభ
- 23 నుండి 30 వరకు నియోజకవర్గ కేంద్రాల్లో బహిరంగ సభలు
- సభలకు హాజరుకానున్న సీపీఐ,సీపీఎం రాష్ట్ర కార్యదర్శులు
- ప్రచార భేరి ప్రచార మెటీరియల్‌ను ఆవిష్కరించిన సీపీఐ, సీపీఎం నేతలు

విశాలాంధ్ర-ఒంగోలు :

బీజేపీ విధానాలు వ్యతిరేకించండి, దేశాన్ని రక్షించండి అంటూ ఈనెల 14 నుండి 30 వరకు దేశవ్యాప్తంగా సిపిఐ, సిపిఎం నిర్వహిస్తున్న ప్రచార భేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ, సిపిఎం జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవనంలో గురువారం ప్రచార భేరికి సంబంధించిన మెటీరియల్‌ను సిపిఐ, సిపిఎం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగాలను బలహీనపరిచి, కార్పొరేట్లకు దేశ సంపదను కట్టబెడుతుందన్నారు. ప్రకృతి సంపదను బహుళ జాతి కంపెనీలు కొల్లగొడుతున్నాయన్నారు. వ్యవసాయం నష్టపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అన్నారు. ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేసే దిశగా పాలకులు పాలన సాగిస్తున్నా రన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలు వ్యతిరేకిస్తూ, రానున్న ఎన్నికలలో బిజెపిని అధికారం నుండి దూరం చేయడమే లక్ష్యంగా రాజకీయ ఎజెండాతో సాగుతున్న ప్రచార భేరి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో నియోజకవర్గ కేంద్రాలలో జరిగే బహిరంగ సభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరవుతారని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే మతోన్మాత విధానాలను అవలంభిస్తుందన్నారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను ధ్వంసం చేస్తుందన్నారు. నియంతృత్వ విధానాలను అనుసరిస్తుందన్నారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందన్నారు. సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి మాట్లాడుతూ ప్రచార భేరి ప్రారంభ సభ ఒంగోలులోని కలెక్టరేట్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ఎదురు వీధిలో శుక్రవారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రారంభ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు విలువగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ ఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలోని రెండు ప్రధాన పార్టీలు కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న విధానాలను సమర్థించడం, రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టడం సిగ్గుపడవలసిన విషయం అన్నారు. బిజెపి విధానాలకు వ్యతిరేకంగా లౌకిక, ప్రజాతంత్ర పార్టీలన్నీ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు.

వైసీపీలో అసమ్మతి సెగ

- మంత్రి సురేష్, మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డిపై అవినీతి ఆరోపణలు
- భూ కబ్జాపైలపై, ఎమ్మెల్యేపై కేసు వేస్తా
- ఎమ్మెల్యే అక్రమాలపై అధిష్టానం దృష్టికి తీసుకువెళతా
- పార్టీ రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో విభేదాలు తారాస్థాయికి చేరాయి. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటన ముగిసిన వెంటనే మార్కాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి భూ కబ్జాలకు పాల్పడుతున్నారని అతనిపై హైకోర్టులో కేసు వేయడంతో పాటు ఆ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని వైయస్ఆర్ సీపీ రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఒంగోలులోని స్థానిక తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డితో పాటు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌లపై ఆరోపణలు చేశారు. మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి తన సోదరుడు నియోజక వర్గంలో భూ కబ్జాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. వారు చేసే భూ కబ్జాలపై హైకోర్టులో కేసు వేస్తానని అన్నారు. ఈ నెల 12వ తేదీన మార్కాపురం వచ్చిన ముఖ్యమంత్రిని కలిసే ప్రయత్నం చేసినా మంత్రి ఆదిమూలపు సురేష్ అడ్డు కున్నారని ఆరోపించారు. అంతే కాకుండా వెటకారంతో తనను అవమా నించారని తెలిపారు. అయినప్పటికీ మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సహ కారంతో సీఎంను కలవడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే వారి సోదరులు అవినీతి అక్రమాలు రోజురోజుకు పెరుగుతున్నాయని వీరు చేసే దందాలపై పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అంతేకాకుండా వచ్చే ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యేకు టిక్కెట్ ఇవ్వద్దని అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. అంతేకాకుండా వచ్చే ఎన్నికల్లో తానే ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం జోక్యం చేసుకొని ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి ఆదిమూలపు సురేష్ మార్కాపురం ఎమ్మెల్యేకు అండగా ఉన్నారని అన్నారు.

గడప గడపకు సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని మల్లవరపాడు గ్రామంలో గురువారం గడపగడప కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ కొండేపి నియో జకవర్గ నాయకులు వరికూటి అశోక్ బాబు ప్రతి గడపకు తిరుగుతూ జగనన్న సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ జగనన్న తోడు నినాదంతో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందు తున్నాయా లేదా అని గడగడపకు తిరుగుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షా కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలంలోని హైస్కూల్ నందు గురువారం జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రంను పరిశీలించిన ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి డాక్టర్ బి.రవీంద్రారెడ్డి. పరీక్ష నిర్వహణపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్ష నిర్వహణ చీఫ్‌తో పిల్లలకు ఏటువంటి ఆసౌకర్యం కలగకుండ చూసుకోవాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ కె.జి.నాయక్ పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : యర్రగొండపాలెంలో ఈ నెల 21వ తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేయాలని యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరీ ఎరీక్షన్ బాబు తెలిపారు. గురువారం మండలంలోని అన్ని గ్రామాలలో టిడిపి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో టిడిపి నాయ కులతో కలిసి, సమావేశాలు ఏర్పాటు చేసి, ఈ నెల 21వ తేదీన చంద్రబాబు నాయుడు పర్యటన జయప్రదం చేయాలని, అని తెలిపారు. అనంతరం దోర్నాల పట్టణంలోని ాార్టీ కార్యాలయంలో నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి,బట్టు సుధాకర్ రెడ్డి, షేక్ మాబు, వెచ్చ హరగోపాల్, దేసు నాగేంద్రబాబు, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, కొప్పుల వెంకటసుబ్బారెడ్డి, నాగళ్ల సత్యనారాయణ, షేక్ రఫీ, పటాన్ కాన్, కడిమెట్ల శ్రీనివాస యాదవ్, చంటి,దోర్నాల పాల్గొన్నారు.

2024లో వైసీపీ విజయం ఖాయం

దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

విశాలాంధ్ర-దర్శి : దర్శిని మరోసారి వైఎస్ఆర్సిపి కంచుకోటగా మారుస్తానని దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భువన కరుణాకర్‌రెడ్డి రాజ్యసభ సభ్యులు మేధా మస్తాన్రావు వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సాధించి ఘన విజయంతో మన నాయకుడు జగన్మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రిగా చేసుకునేందుకు అందరూ సమైక్యంగా పాటుపడాలని పేర్కొన్నారు. నియోజకవర్గం అన్ని మండలాల్లో జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమాన్ని నిస్వార్థంగా ప్రచారం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని అన్నారు.

వాహనదారులకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర-కంభం : కంభం ఎస్ఐ వి నాగమల్లేశ్వరరావు జాతీయ రహదారి 544పై గురువారం స్థానిక వై.జంక్షన్ దగ్గర వన్ వేలో వస్తున్న వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి, ఓవర్ లోడ్‌తో వెళుతున్న వాహనాలకు, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వాహనదారులకు అపరాధ రుసుం విధించారు. పిల్లలకు సెలవులు అయినందున ఎట్టి పరిస్థితిలో కూడా మైనర్‌లకు మోటార్ సైకిళ్ళు ఇవ్వవద్దని, ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు.

25వ డివిజన్లో 'మా నమ్మకం నువ్వే జగన్'

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక 25వ డివిజన్లో సచివాలయ కన్వీనర్ అయ్యప్ప మరియు డివిజన్ అధ్యక్షులు పట్నం మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కూడా చైర్మన్ సింగరాజు మీనా వెంకట్రావు డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ పాల్గొని డివిజన్లోని ప్రతి గృహాన్ని సందర్శించి ప్రభుత్వ పథకాలు ఇంటింటికి అందుతున్నాయా లేదా అని తెలుసుకొని మరియు వారి సమస్యలు ఆలకించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వారికి వివరించి అర్హత కలిగిన లబ్ధిదారులకు ఆ పథకాలను స్థానిక వాలంటీర్ల ద్వారా అందించే ఏర్పాటు చేస్తూ ఇంటింటికి నవరత్నాలు ద్వారా అందిన ప్రభుత్వ పథకాలు గురించి వివరిస్తూ ప్రతి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ మా భవిష్యత్తు అనే స్టిక్కర్ అంటిస్తూ భవిష్యత్తులో జగనన్న ఇంకా మంచి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడం జరుగుతుందని అందువలన ప్రజలందరూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డికి అండగా నిలబడాలని కోరారు ఈ కార్యక్రమంలో హైమావతి,సుభాషిని,యశ్వంత్, సత్యం, అజయ్ బండారు, రాఘవేంద్ర పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల సంక్షేమం

ఎమ్మెల్యే అన్నా రాంబాబు

విశాలాంధ్ర-కొమరోలు : వైసీపీ ప్రభుత్వంతోనే పేదల సంక్షేమం సాధ్యమని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం ముందజలో ఉందని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. గురువారం కొమరోలు మండలంలోని అల్లినగరం గ్రామంలో నిర్వహించిన 90 వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా ప్రతి గడప - గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని లబ్ధిదారులకు వివరించడంతో పాటు మూడేళ్ళ పాలనలో అందించిన లబ్ధిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను కూడా నెరవేర్చరన్నారు. అభివృద్ధి - సంక్షేమం రెండు కళ్ళుగా జగనన్న పాలన అందిస్తున్నరన్నారు. మూడేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, వైఎస్సార్ సీపీని రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. అధికారం కోసం మొసలి కన్నీరు కారుస్తున్న చంద్రబాబు, సినిమా డైలాగులతో మాటల గారడీ చేస్తున్న పవన్ కళ్యాణ్‌కు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు అందేలా చూడాలన్నారు. ప్రతి గడపలో ప్రజలు వైసీపీ ప్రభుత్వం పట్ల ఆధారాభిమానాలు చూపుతున్నారని ఎమ్మెల్యే అన్నా సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కొమరోలు మండల వైసీపీ ముఖ్య నేతలు, జడ్పీటీసీ సారె వెంకట నాయుడు, వైస్సార్ సీపీ నాయకులు బంగారు.విశ్వరూపం, గోల్కొండ. చంద్ బాషా, గోల్కొండ. సుబాన్, ఏలూరి.రమణ, వి.మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ జాజం వెంకట రమణ, సర్పంచ్, బంగారు. రత్నాలు, వైసీపీ నాయ కులు, కార్యకర్తలు, అధి కారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, కన్వీనర్‌లు గృహ సారథులు, పాల్గొన్నారు.

మట్టి నమూనాల సేకరణపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-గిద్దలూరు : తిమ్మాపురం రైతు భరోసా కేంద్రం నందు మట్టి నమూనాల సేకరణపై అందరు గ్రామ సహాయకులకు గురువారం మండల స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షత వహించి గ్రామ సహాయకులకు పలు సూచనలు ఇచ్చారు. మట్టి నమూనాలను గట్ల ప్రక్కన, చెట్ల నీడలో, నీళ్లు నిలబడే చోట, గుంటల్లో మొదలైన చోట్ల తీయరాదని అలాగే మట్టి నమూనాలు తప్పనిసరిగా చదరంగా ఉన్న చోటే తీయాలని, ఒక మట్టి నమూనా విశ్లేషణ 5 ఎకరాలకు సరిపడ భూమిలో మట్టి నమూనాలు తీసినట్లు అర్థం చేసుకోవాలని తెలిపారు. అలాగే మట్టి నమూనాలను ఖచ్చితంగా వి ఆకారంలోనే తీసుకోవాలని, తరువాత చుట్టు పక్కల భూమిలోని అన్నీ పొరలు వచ్చేట్లు నమూనా సేకరించాలని, తరువాత నీడలో ఆరబెట్టి చతుర్విభజన పద్ధతి ద్వారా చివరికి 500 గ్రాముల మట్టిని నమూనాగ పరిగణలోకి తీసుకోవాలని వివరించారు. భూసార పరీక్ష పత్రాలలో వచ్చిన విశ్లేషణ ఆధారంగా సిఫారసు ప్రకారమే రసాయనికి ఎరువులు వాడుకోవాలని, విచక్షణారహితంగా వాడుకోరాదని దీని వలన నేల ఆరోగ్యం కాపాడుకోవచ్చని, భావి తరాలకు ఆరోగ్యవంతమైన భూములు ఇవ్వవచ్చని తెలిపారు. తదనంతరం క్షేత్రస్థాయిలో మట్టి నమూనాలు తీసే విధానం చూపించారు.

షార్ట్ సర్క్యూట్‌తో దుకాణం దగ్ధం

విశాలాంధ్ర-దర్శి : షార్ట్ సర్క్యూట్‌తో చిల్లర దుకాణం దగ్ధమైన సంఘటన దర్శిలో గురువారం చోటు చేసుకుంది. పట్టణంలోని క్రిస్టియన్ పాలెంకు చెందిన గర్నెపూడి లింగయ్య భార్య లీలమ్మకు చెందిన చిల్లర దుకాణంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయి. దీంతో దుకాణంలో ఉన్న టీవీతో పాటు చిల్లర వస్తువులు కాలి బూడిద అయ్యాయి. సుమారు 40వేల వరకు నష్టం వాటిలినట్టు దుకాణ నిర్వాహకులు తెలిపారు. పేదవారమై తాము చిన్న చిల్లర దుకాణం పెట్టుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నామని ఇప్పుడు దుకాణం కాలిపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆమె ఆవేదన వెళ్ళబుచ్చింది. ప్రభుత్వం తమకు సాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

సీఎంకు స్వాగతం పలికిన జడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీ

విశాలాంధ్ర-పెద్దారవీడు : ఈబీసీ నేస్తం రెండో విడత ప్రారంభించుటకు మార్కాపురం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని హెలిపాడ్ దగ్గర కలిసిన పెద్దారవీడు మండలానికి చెందిన జడ్పీటిసి ఏరువ చలమారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి పుష్పగుచ్చం ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. అలాగే నీళ్ల ట్యాంకర్లు తోలిన చాలా మందికి బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నందువలన ఈ సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. పలు బిల్లులు కూడా చెల్లించాలని కోరగా సానుకూలంగా స్పందిస్తూ అందరికీ త్వరలో న్యాయం జరుగుతుందని తెలియజేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి మోదీ జగన్ పాలనపై ప్రచార భేరి

విశాలాంధ్ర-కనిగిరి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలను చైతన్య పరిచేందుకు శుక్రవారం నుంచి సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార భేరి కార్యక్రమం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.రవీంద్ర బాబు, కనిగిరి నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి సయ్యద్ యాసిన్ అన్నారు. గురువారం కనిగిరి దర్శించే భవన్లో ప్రచార భేరి గోడ పత్రికను ఆవిష్కరించారు. వై.రవీంద్రబాబు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు చెందిన ఆదాని, అంబానీలకు కట్టబెడు తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు, పోలవరం ప్రాజెక్టు నిధులు, కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, రామయ్య పట్నం పోర్టు, విశాఖ రైల్వే స్టేషన్ వంటి హామీలు అమలు చేయాలేదని విమర్శించారు. ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి నవరత్నాల పేర్లతో ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో దళితులు మైనార్టీలపై దాడులు పెరగటం హేయమైన చర్యగా అభివర్ణించారు. మోడీని గద్దె దింపితే దేశాన్ని కాపాడుకోవచ్చు అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, ఏఐటియుసి కనిగిరి నియోజకవర్గ అధ్యక్షులు గుజ్జుల బాల్రెడ్డి, డి హెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, శీను, గుండా బత్తుల రమణయ్య, బండి తిరుపాలు ఏఐవైఎఫ్ నాయకులు పుట్ట సుబ్బారావు పాల్గొన్నారు.

సీఎం సభ సక్సెస్

కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కేపీ

విశాలాంధ్ర-మార్కాపురం : ఈ నెల 12 వ తేదీన మార్కాపురంలో జరిగిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి పర్యటన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా వున్నప్పటికీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పై ఎంతో అభిమానంతో ప్రజలు, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో సభకు హాజరు కావడం హర్షణీయమని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర వైసీపీ సెక్రటరీ డాక్టర్ యమ్ షంషీర్ అలీభేగ్, మున్సిపల్ చైర్మన్ చిర్లం చర్ల బాల మురళి క్రిష్ణ, పార్టీ పట్టణ అధ్యక్షులు,మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎస్ కె.ఇస్మాయిల్, రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మురారి తేజోరమ్మ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ గోలమారి శ్రీనివాసరెడ్డి, జడ్పిటిసీ నారు బాపనరెడ్డి, వైసీపీ నాయకులు సిహెచ్ శ్రీనివాస్, జవ్వాజి రంగారెడ్డి పాల్గొన్నారు.

మట్టినమునా సేకరణపై ఆర్‌బీకే సిబ్బందికి అవగాహన

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలో వ్యవసాయ కార్యాలయం నందు మట్టిపరీక్షా శిక్షణా వారం కార్యక్రమం ఏడీఏ సిహెచ్ రమాదేవి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఆమె మాట్లాడుతూ పంట భూముల్లో యేయే పోషకాలు అనగా నత్రజని, భాస్వరం,పొటాష్ మరియు సూక్ష్మ పోషకాలు జింక్, బోరాన్, మెగ్నీషియం తదితర లభ్యత ఎంత వరకు ఉన్నాయో, రైతులు సాగుచేయబోయే పంటలకు ఏ ఎరువులు ఎంత మోతాదులో వేయాలో తెలుసుకోవాలంటే మట్టి పరీక్షలు తప్పనిసరని తెలియజేసారు. మంచి దిగుబడులను సాధించా లంటే అనుకూలమైన భూమి కూడా అంతే అవసరమని ఆమె తెలిపారు. కావున రైతులు ఈ విషయాలను గమనించి ఆర్.బీ.కె సిబ్బందిని సంప్రదించి మట్టిపరీక్షలు చేయించు కోవాలని సూచించారు. జిల్లా వనరుల కేంద్రం, ఒంగోలు ఏ.ఓ శైలజా గారు మట్టి నమునాలు సేకరణ రైతుల పొలాల్లో యేలా తీసుకోవాలని మరియు వాటి పరీక్షలు చేయు విధానం గురించి ఆర్.బీ.కె సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారిని కే.బుజ్జి బాయి మాట్లాడుతూ నేలలో సహజసిద్ధంగా అనేక పోషకాలు ఉంటాయని వివరిస్తూ, రైతులు విచక్షణా రహితంగా రసాయనిక ఎరువులు వాడకుండా చూడాలని, భూసార పరీక్షలు చేయించుకుని, వాటి ఫలితాల ఆధారంగా ఎంత మోతాదులో ఎరువులు వాడాలో తెలియజేయాలని ఆమె ఆర్.బీ.కె సిబ్బందికి తెలిపారు. తద్వారా సాగుఖర్చులు తగ్గి, నాణ్యమైన అధిక దిగు బడులను సాధించేలా చూడాలని తెలిపారు

సీఎం జగన్‌ను కలిసిన ఎంపీపీ అమూల్య

విశాలాంధ్ర-కొమరోలు : ఎంపీపీ కామూరి అమూల్య మార్కాపురంలో ఈ బీసీ నేస్తం పథకం ప్రారంభించేందుకు వచ్చిన ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌తో ఎంపీపీ అమూల్య మాట్లాడుతూ కొమరోలులో ఒక డిగ్రీ కళాశాల కావాలని ఈ ప్రాంత విద్యార్థులు దూరం వెళ్లి చదవాల్సిన పరిస్థితి తలెత్తిందని సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించిన సీఎం జగన్ కలెక్టర్ దినేష్ కుమార్‌తో మాట్లాడి డిగ్రీ కాలేజ్‌కు కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తోటి ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

33వసారి రక్తదానం

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం నల్లగుంట్ల గ్రామానికి చెందిన చల్లా అశోక్‌రెడ్డి అనే యువకుడు 33 సార్లు రక్తదానం చేసి రికార్డు సృష్టించాడు. నంద్యాలలోని ఓ ఆసుపత్రిలో అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో చల్లా అశోక్‌రెడ్డి నంద్యాల బ్లడ్ సెంటర్ నందు రక్తదానం చేశాడు. ఇప్పటి వరకూ 33 సార్లు రక్తదానం చేశానని మునుముందు కూడా రక్త దానం చేస్తానని చల్లా అశోక్‌రెడ్డి చెప్పాడు. యువకులు అందరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆపదలో ఉన్న వారిని రక్తమిచ్చి ప్రాణాలను కాపాడాలని చల్లా అశోక్‌రెడ్డి యువతకు విజ్ఞప్తి చేశారు. రక్తదాతలు రక్తదానం చేయాలి అనుకున్న రక్తం అవసరమైన చల్లా.అశోక్ రెడ్డి:- 9959954610 నెంబర్లు సంప్రదించగలరు.

చెత్త సేకరణ వాహనాల రాక

ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు పట్టణంలో చెత్త సేకరించే వాహనాలు తమ ప్రాంతాలకు సరిగా రాకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అంటున్నారు. కొమరోలు పట్టణంలో ప్రతిరోజు ఉదయం చెత్త సేకరించే వాహనాలు వస్తూ ఉంటాయి. గత కొద్ది రోజులుగా ఎన్టీఆర్ నగర్, ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతాలు, ఎమ్మార్వో ఆఫీసు రోడ్డు పరిసర ప్రాంతాలలో చెత్త సేకరణ వాహనాలు రాకపోవడంతో ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన సరిగా స్పందించడం లేదని అంటున్నారు. ముఖ్యంగా పట్టణంలో నివసిస్తున్న వారు చెత్త ఎక్కడ వేయాలో అర్థం కాక ఇబ్బందులు పడుతున్నామని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రతిరోజు చెత్త సేకరణ వాహనాలు పంపించాలని ప్రజలు కోరుతున్నారు.

డంపింగ్ యార్డ్ స్థలాన్ని కాపాడండి

విశాలాంధ్ర-పామూరు : పశువుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన మీసాలకుంట కార్యక్రమం చెత్త డంపింగ్ యార్డ్‌గా మారింది. ఆక్రమణలకు గురవుతున్న 13.50 ఎకరాలు మీసాలకుంటను కాపాడాలని మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ జ్వాలా నరసింహకు వినతిపత్రం అందజేశారు. డంపింగ్ యార్డ్‌గా ఉపయోగించు కుంటున్న మీసాల కుంటను సర్వే చేసి ఆక్రమణదారులు నుంచి కాపాడాలని తాసిల్దార్‌కి ఇచ్చిన వినతిపత్రంలో డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, పందిటి హరీష్, మన్నం రమణయ్య, ఇర్రి కోటిరెడ్డి, పాలపర్తి వెంకటేశ్వర్లు, పువ్వాడి వెంకటేశ్వర్లు (పెట్రోల్ బంక్), దేవరపు మాల్యాద్రి, గుంటుపల్లి శ్రీను, గుత్తి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడుని కలిసిన తిరివీధి చంద్రశేఖర్

విశాలాంధ్ర-పామూరు : టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, అసెంబ్లీ ప్రతిపక్ష నాయకులు అచ్చమనాయుడిని మండల తెలుగు యువత నాయకులు తిరివీధి చంద్రశేఖర్ గురువారం విజయ వాడలో మర్యాదపూర్వకముగా కలిశారు. కనిగిరి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి నాయకత్వంలో తెలుగు దేశం పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని అచ్చమ నాయుడు దృష్టికి చంద్రశేఖర్ తీసుకొచ్చారు. టిడిపి గెలుపే ధ్యేయముగా సమిష్టి కృషితో యువత పనిచేయాలని అచ్చమ నాయుడు సూచించినట్లు తిరివీధి చంద్రశేఖర్ తెలిపారు.

మందారు గురవమ్మకు నివాళులర్పించిన పువ్వాడి

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని చిలంకూరు గ్రామ టీడీపీ నాయకులు మందారు వెంకట నారాయణ మాతృమూర్తి మందారు గురవమ్మ ఇటీవల మృతి చెందారు. గురువారం జరిగిన దశదిన కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పాల్గొని గురవమ్మ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. నివాళు లర్పించిన వారిలో అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, మన్నం రమణయ్య, ఇర్రి కోటిరెడ్డి, దేవరపు మాల్యాద్రి, గుంటుపల్లి శ్రీను, పువ్వాడ వెంకటేశ్వర్లు (పెట్రోల్ బంక్) గుత్తి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు సమస్యలు పరిష్కరించాలి

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఓటరు జాబితాలో వివరణలు, ఎన్నికల పిటిషన్లు, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, తదితర అంశాలపై ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా ఆయా అంశాలపై ఆయన సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు, డి.ఆర్.ఓ. ఆర్.శ్రీలతతో కలిపి ప్రకాశం భవనం మంచి కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్ 12 వారికి 17,78,237 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఫామ్-6.7.18 లను క్లియర్ చేస్తున్న విధానాన్ని వెల్లడించారు. పి.వి.సి. ఓటరు గుర్తింపు కార్డులను స్పీడ్ పోస్ట్ ద్వారా. చిరునామాలు సరిగా లేకపోవడం వలస వెనుకకు వచ్చిన కార్డులను ప్రభుత్వ సిబ్బంది ద్వారా పంపిణీ చేయిస్తున్నామని చెప్పారు. జిల్లాకు సంబంధించి పెండింగ్ ఉన్న రూ. 1.90 కోట్ల బిల్లులకు త్వరగా నిధులు వచ్చేలా చూడాలని ఆయన కోరారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు చేశారు. జిల్లాలో ఎలక్టోరల్ పాపులేషన్ (ఈ.పి) నిష్పత్తిని పెంచడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా ఈ నిష్పత్తి తక్కువగా ఉన్న యర్రగొండపాలెం, ఒంగోలు, నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. అసాధారణ రీతిలో చేరికలు, తొలగింపులకు అర్జీలు వచ్చిన చోట ప్రత్యేకంగా పరిశీలిం చాలని అధికారులను ఆయన ఆదేశించారు. అర్హులైన వారిని ఓటర్లుగా చేర్చేందుకు స్పెషల్ క్రైమ్లు నిర్వహించడం పైనా ద ృష్టి పెట్టాలన్నారు. కలెక్టరేట్ ఏర్పాటు చేసే కోర్టమ్లో పనిచేసే సభ్యులను ఇప్పటి మించే గుర్తించాలని, ఎన్నికల ప్రక్రియపై వారికి పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో ఒంగోలు ఆర్.డి.ఓ విశ్వేశ్వరరావు. కనిగిరి ఆర్.డి.ఓ. టి. ఆ.జయకుమార్ పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్న ఒక యువకుని కుటుంబానికి జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్ లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. బాధితుని కుటుంబ సభ్యులకు గురువారం కలెక్టరేట్లో ఈ మేరకు బ్యాంకు చెక్కును ఇచ్చారు. ఈ.బి.పి. నేస్తం రెండో విడత రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 12వ తేదీన మార్కాపురం వచ్చినప్పుడు బాధితుని తల్లి మార్తమ్మ ఆయనను కలిసి తన పెద్ద కుమారుడు వి.శ్రీనివాసులు పరిస్థితిని వివరించారు. బి.ఎస్.సి వరకు చదివి ఒక ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్నాడని, కుటుంబానికి ఏకైక ఆధారంగా ఉన్న తన కుమారునికి ఒక కిడ్నీ పాడైపోయి ఆసుపత్రిలో ఉన్నాడని ఆమె వాపోయారు. కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయాలని వైద్యులు చెప్పినట్లు ఆమె ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. భర్తను కోల్పోయిన తాను కూలి పనులకు వెళ్లి బిడ్డలిరువురినీ చదివించుకున్నానని, చేతికి ఎదిగి వచ్చిన పెద్దకుమారుడు ప్రస్తుతం తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్నాడని, వైద్యం చేయించే ఆర్థిక స్థోమత తనకు లేదని ఆమె ముఖ్యమంత్రికి చెప్పారు. దీంతో బాధితుని కుటుంబానికి సహాయం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ నేపథ్యంలో బాధితుని తల్లి మార్తమ్మను, ఆమె చిన్న కుమారుడిని అధికారులు గురువారం కలెక్టరేట్కు పిలిపించారు.

రోడ్డు ఆక్రమణలు తొలగించాలి

అసిస్టెంట్ కమిషనర్‌కు సీపీఐ వినతి

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరంలో రోడ్డు ఆక్రమణలను తొలగించి ఒంగోలు నగర అభివృద్ధికి పాటుపడాలని సీపీఐ ఒంగోలు నగర సమితి నాయకులు కోరారు. ఒంగోలు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్‌కు సిపిఐ ఒంగోలు వెంకట సమితి ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పీవీఆర్ చౌదరి మాట్లాడుతూ ఒంగోలులోని దామోదర సంజీవయ్య కొత్త కూరగాయల మార్కెట్‌కు వెళ్లే మార్గంలో రోడ్డుకు అడ్డుగా ఉన్న ఆక్రమణలు తొలగించి రోడ్డును పొడిగించి కర్నూలు రోడ్డులో కలపాలని డిమాండ్ చేశారు. ఒంగోలు నగరం కార్పొరేషన్ గా ఏర్పడి పది సంవత్సరాలు అయ్యిందన్నారు. పట్టణ రూపురేఖలు మారటంలో ఇంకా బాలారిస్టాలు కొనసాగుతూనే ఉన్నా యన్నారు. నగర నడిబొడ్డున కొత్త కూరగాయల మార్కెట్ పరిసరాలలో ఊరచెరువులో ఏదో ఒక మూల నిత్యం ఆక్రములను చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ పరిస్థితు లలో కొత్త కూరగాయలు మార్కెట్ నుండి కర్నూల్ రోడ్డు వైపు రాకపోకలు కొనసాగించుటకు అడ్డంగా మార్గంలో రోడ్డు ఆక్రమణకు గురికాబడి రోడ్డును నిర్మించకుండా వదిలివేయడం వలన ప్రజలు అసౌకర్యాలకు గురికావడమే కాకుండా కొన్ని సంవత్సరాలుగా అంతరాయంగా ఉందన్నారు. ప్రజల తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంపై రాజకీయ జోక్యాలు వలన రోడ్డు మధ్యతంలో ఆగిపోయిందని, అనేక పర్యాయాలు సమస్యను అధికారులు దృష్టికి తీసుకుపోయిన పరిష్కారం కాలేదని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు ఆక్రమణలు తొలగించి మార్కెట్ వైపు రాకపోకలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎస్ డి సర్దార్, కొత్తకోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికారం సెమినార్‌కు తరలిన నాయకులు

విశాలాంధ్ర-కనిగిరి : ఒంగోలు సిపిఐ కార్యాలయంలో గురువారం డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో జరిగే భారత రాజ్యాంగం -బహుజన రాజ్యాధికారం -అవకాశాలు అవరోధాలు -మన కర్తవ్యం సెమినార్‌కు జిల్లా కార్యదర్శి పందిటి మోహన్ ఆధ్వర్యంలో కనిగిరి నుంచి డీహెచ్‌పీఎస్ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ క్రమంలో కనిగిరి నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి సయ్యద్ యాసీన్, మండల కార్యదర్శి జిపి రామారావు డిహెచ్పిఎస్ జెండాను ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బండి తిరుపాలు, తిరుపతయ్య, దశరథ, కెపీ యాదవ్, గుండాబతిని రమణయ్య, బ్రహ్మయ్య, రవి, నాగార్జున, పవన్, శీను, బాలు నరసింహులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి పందిటి మోహన్ మాట్లాడుతూ అంబేద్కర్ పూలే జగజ్జీవన్ రావ్ జయంతుల సందర్భంగా ఈ సెమినార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ప్రకాశం జిల్లా మాజీ కలెక్టర్ దాసరి శ్రీనివాసులు ప్రధాన ఉపన్యాసకులుగా శ్రీపతి రాముడు తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని కావున ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీలు అధిక సంఖ్యలో పాల్గొని పై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మట్టి పరీక్ష -శిక్షణ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలంలోని చిన్నగుడిపాడు గ్రామంలో మట్టి పరీక్ష -శిక్షణ కార్యక్రమం ఆర్ బి కే.సిబ్బందికి రైతులకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, యర్రగొండపాలెం కె.నీరజ మాట్లాడుతూ వేసవికాలంలో పంటలు లేని పొలాల నందు మట్టి నమూనాలను సేకరించి మట్టి పరీక్ష చేయించు కోవడం వలన రైతులకు బహుళ ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ మట్టి పరీక్ష ప్రాముఖ్యతను, పొలాల్లో మట్టి సేకరించే విధానాన్ని, అలాగే ఉపయోగాలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయ కులు, ఉద్యాన సహాయకులు, పట్టు పరిశ్రమ సహాయకులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గంగసాని

విశాలాంధ్ర-పామూరు : పామూరు మండల నూతన తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన జ్వాల నరసింహారావును గురువారం వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో నెలకొని యున్న రైతుల సమస్యలను పరిష్కరించాలని హుస్సేన్‌రెడ్డి కోరారు. తహసీల్దార్ జ్వాల నరసింహారావును దుశ్శాలువాతో హుస్సే న్‌రెడ్డి సత్కరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి జడ్పిటి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, షేక్ ఖాదర్ భాష, గట్ల విజయ భాస్కర్‌రెడ్డి, కందుల శ్రీనివాసులురెడ్డి, గాజులపల్లి వెంక టేశ్వరరెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, నీరుకట్టు నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి నమూనాల సేకరణపై అవగాహన

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని దద్దవాడ రైతు భరోసా కేంద్రం నందు మట్టి నమూనాల సేకరణపై అందరు గ్రామ సహాయకులకు మండల స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి రాజశ్రీ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు, గిద్దలూరు బాలాజి నాయక్ పాల్గొని గ్రామ సహాయకులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భూ సార పరీక్ష ఆవశ్యకతను, దాని వల్ల కలిగే లాభాలు, మట్టి నమూనా సేకరణ వివిధ దశలు,మట్టి నమూనా సేకరణలో తప్పనిసరిగా తీసుకోవలిసిన జాగ్రత్తలు, ప్రయోగ శాలలో పరీక్ష పంపే విధానం, సమగ్ర పోషక యాజమాన్య పథకం ద్వారా నేల సారవంతం బట్టి ఎరువులు తగు యజమన పద్ధతుల ద్వారా రైతులకు మేలు చేసే విధంగా పలు అంశాలను చర్చించారు. మట్టి నమూనాలను గట్ల ప్రక్కన, చెట్ల నీడలో, నీళ్లు నిలబడే చోట, గుంటల్లో మొదలైన చోట్ల తీయరాదని అలాగే మట్టి నమూనాలు తప్పనిసరిగా చదరంగా ఉన్న చోటే తీయాలని, ఒక మట్టి నమూనా విశ్లేషణ 5 ఎకరాలకు సరిపడ భూమిలో మట్టి నమూనాలు తీసినట్లు అర్థం చేసుకోవాలని తెలిపారు. అలాగే మట్టి నమూనాలను ఖచ్చితంగా వి ఆకారంలోనే తీసుకోవాలని, తరువాత చుట్టు పక్కల భూమిలోని అన్నీ పొరలు వచ్చేట్లు నమూనా సేకరించాలని, తరువాత నీడలో ఆరబెట్టి చతుర్విభజన పద్ధతి ద్వారా చివరికి 500 గ్రాముల మట్టిని నమూనాగ పరిగణలోకి తీసుకోవాలని వివరించారు. భూసార పరీక్ష పత్రాలలో వచ్చిన విశ్లేషణ ఆధారంగా సిఫారసు ప్రకారమే రసాయనికి ఎరువులు వాడుకోవాలని, విచక్షణారహితంగా వాడుకోరాదని దీని వలన నేల ఆరోగ్యం కాపాడుకోవచ్చని, భావి తరాలకు ఆరోగ్యవంత మైన భూములు ఇవ్వవచ్చని తెలిపారు. అనంతరం క్షేత్రస్థాయిలో మట్టి నమూనాలు తీసే విధానం చూపించారు.

క్రికెట్ విజేతలకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని పోలేపల్లి గ్రామంలో ఎంపీటీసీ వై.జాన్‌మార్క్ ఆధ్వర్యంలో ఈస్టర్ పండగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ గురువారంతో ముగిసింది. ఈ పోటీల్లో మార్కాపురం, పోలేపల్లి, దూపాడు, పోలేపల్లి జూనియర్స్ జట్లు సత్తా చాటి విజేతలుగా నిలిచారు. ఎస్ఐ యం.సైదుబాబు, వైసీపీ మాజీ కన్వీనర్ కందుల నారపురెడ్డి, వైస్ ఎంపీపీ మిట్టా కోటిరెడ్డి, జడ్‌పీటీసీ సుధాకర్, జిల్లా యూత్ అధ్యక్షులు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో చుట్టు పక్కల గ్రామాల యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

నేలతల్లి నర్తనం-నవధాన్యాల సాగు

విశాలాంధ్ర-పెద్దారవీడు : మార్కాపురం డివిజన్ పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు గ్రామంలో నవధాన్యాల సాగు కోసం పీఎండీఎస్ కిట్లు తయారు చేయడం జరిగిందని డివిజన్ మాస్టర్ ట్రైనర్ లలితమ్మ తెలిపారు. అనేక రకాల పంటలకు చెందిన విత్తనాలు తృణధాన్యాలు, అపరాలు, నూనె గింజలు చల్లడం వలన పోషకాల పంపిణీలో ఈ పంటలలోని మొక్కలు పరస్పర సహాయ సహకారాలు అందించుకుంటాయి. నేలలోని సూక్ష్మజీవులు కూడా సమృద్ధిగా అభివృద్ధి చెందటం వల్ల భూమిలోని సారం పెరిగి నేల ఆరోగ్యంగా ఉంటుంది. త్వరగా పోషకాలు పెంపొందించి, నేల తేమ శాతాన్ని కూడా కాపాడుతుంది. రైతులందరూ పంట అయిపోయిన వెంటనే భూమిని ఖాళీగా ఉంచకుండా నవధాన్యాల సాగు తప్పనిసరిగా చేయాలి. ఈ కార్యక్రమంలో మండల ప్రకృతి విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి నమూన సేకరణపై శిక్షణ

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని బాదాపురం గ్రామంలో మట్టి నమూనా సేకరణపై శిక్షణ కార్యక్రమం మార్కాపురం ఏడీఏ నిర్మలాదేవీ అధ్యక్షతన గురువారం జరిగింది. ఆమె మాట్లాడుతూ పంట భూముల్లో నత్రజని, భాస్వరం, పొటాష్, జింక్, బోరాన్, మెగ్నీషియం తదితర పోషకాలు ఏ మేర లభ్యత ఉన్నాయో పరీక్షల ద్వారా తెలుస్తుందని, దీంతో పంటలకు ఎంత మోతాదులో ఎరువులు వేసుకోవాలో వివరించవచ్చన్నారు. మట్టి నమూనాలు ఎక్కడ తీయాలో, ఎలా తీయాలో తదితర విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఓ లక్ష్మీ నారాయణ, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు

విశాలాంధ్ర-చీమకుర్తి : సంఘ సేవకుడు, విద్య అనే ఆయుధం కోసం అలుపెరుగని పోరాటం చేసిన జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల్లో భాగంగా రెడ్ డ్రాప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 11,12,13 తేదీల్లో చీమకుర్తిలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ నందు 7,8,9వ తరగతి చదువు తున్న బాలికలకు హిమోగ్లోబిన్ మరియు బ్లడ్ గ్రూప్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

నాలుగు సంవత్సరాల తర్వాత గిద్దలూరుకు చంద్రబాబు

విశాలాంధ్ర-గిద్దలూరు : నియోజకవర్గానికి నాలుగు సంవత్సరాల తర్వాత టీడీపీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించడం ప్రత్యేకత సంతరించుకుంది. చంద్రబాబు గిద్దలూరులో పర్యటిస్తూ ఉండడంతో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. నియోజకవర్గం నుండి 20 నుండి 25 వేల మందికిపైగా ప్రజలు సభకు వచ్చే అవకాశాలు ఉన్నాయని నాయకులు అంచనా వేస్తున్నారు. ఏప్రిల్ 19వ తేదీన చంద్రబాబు గిద్దలూరులో పర్యటించి తర్వాత మార్కాపురం ఎర్రగొండపాలెం నియోజకవర్గాలలో పర్యటించనున్నారు.

392 గేదెలు, ఎద్దులకు గాలికుంటు నివారణ టీకాలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని నాగంపల్లి గొట్లగట్టు కాట్రగుంట గార్లదిన్నె రేగుమానుపల్లి గ్రామంలోని 392 గేదెలకు ఎద్దులకు ఆవులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు గొట్లగట్టు పశు వైద్యాధికారిని వీ.రాజ్యలక్ష్మి గురువారం తెలిపారు. ఈ టీకాలు వేయించుకోవడం వల్ల గేదెలకు గాలికుంటు వ్యాధి సోకకుండా ఉండేందుకు ఈ టీకాలు వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది బి శ్రీనివాసులు రఫీ రైతులు పాల్గొన్నారు.

బీసీ నేత మండల్‌కు నివాళి

విశాలాంధ్ర-మార్కాపురం : బీసీ రిజర్వేషన్ల ప్రదాత బీహార్ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా పని చేసినటువంటి బిపి మండల్ యాదవ్ యొక్క 41వ వర్ధంతి గురువారం మార్కాపురం బీసీ భవన్ లో జరిగింది. మండల్ చిత్ర పటానికి బీసీ సంఘ ప్రధాన నాయకులు ఇల్లూరి రంగస్వామి గౌడ్, బూర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, వంకేశ్వరం శ్రీనివాస్, రమణ, వెంకటేశ్వర్లు, నాగార్జున, డాక్టర్ రమణ, శంకర్, చెన్న కృష్ణలు పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం రంగస్వామి గౌడ్ మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్ సాధించడం కోసం ఏర్పాటు చేసిన మండల కమిషన్ చైర్మన్ గా దేశంలోని అన్ని రాష్ట్రాలు పర్యటించినటువంటి బీపీ మండల్ బీసీలు ఈ దేశంలో 50 శాతం పైగా జనాభాలో ఉన్నారని, వారికి ఆవశాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తన సర్వేలో నివేదికను అప్పటి ప్రధాని మురార్జీ దేశానికి అందజేశారన్నారు. అయితే నాటి ప్రభుత్వం అర్ధాంతరంగా రద్దు కావడంతో బీసీ రిజర్వేషన్లు అంశం మరుగున పడిపోయిందని అన్నారు. బీపీ మండల్ బీసీలకు చేసిన సేవలు బీసీ రిజర్వేషన్లు సాధించడం కోసం ఇచ్చిన రిపోర్టులు నేటి బీసీ సమాజం ఉన్నతికి కారణమని, బీపీ మండల్ యొక్క జయంతి వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడం అనేది బీసీల కనీస బాధ్యత అని అన్నారు. ఆగస్టు 25 బీపీ మండల్ జన్మదిన సందర్భంగా మార్కాపురం పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో బీపీ మండల్ యాదవ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహి స్తున్నామని, ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లం చర్ల క్రిష్ణ ఇరువురు పురపాలక సంఘములో తీర్మానాన్ని ఆమోదించిరాని, కావున విగ్రహ ఏర్పాటు కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తామని రంగస్వామి గౌడ్ తెలిపారు.

బల్లిపల్లిలో 'జగనన్నే మా భవిష్యత్తు'

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం బల్లిపల్లి పంచాయతీలోని అడ్డరోడ్డు, ఉస్తుంవారిపల్లి గ్రామంలో గురువారం మా భవిష్యత్తు నువ్వే జగనన్న కార్యక్రమం జరిగింది. జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి జగనన్న స్టిక్కర్ ను ఇంటింటికి తిరుగుతూ ప్రజల అభిప్రాయాలను తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరు ప్రకాశం, సేవాదళ్ అధ్యక్షుడు శ్రీహరిరెడ్డి, రైతు అధ్యక్షుడు పాలక సిద్దారెడ్డి, బూతు కన్వీనర్ బాలకొండారెడ్డి, కోటిరెడ్డి, బల్లిపల్లి ఎంపీటీసీ. వెంకటస్వామిరెడ్డి, మోహన్‌రావు, గురువాజిపేట సర్పంచి రవి, అంబటి వీర నాగిరెడ్డి, సేలం మహేందర్‌రెడ్డి పాల్గొనడం జరిగినది.

'జగనన్న నువ్వే మా నమ్మకం'

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుందని ఎంపీపీ రామణ మహాలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని కంకణంపాడు పంచాయతీలో జగనన్న నువ్వే మా నమ్మకం అనే కార్యక్రమాన్ని ఎంపీపీ రామన మహాలక్ష్మి ఆధ్వర్యంలో గృహ సారథులతో కలిసి ఇల్లు ఇల్లు తిరుగుతూ డోర్లపై జగనన్న స్టిక్కర్లు అంటిస్తూ ప్రజలను కలుస్తూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ గ్రామంలోని అన్ని ప్రాంతాలను అన్ని వర్గాల ప్రజలను కలిసి ప్రభుత్వం చేసే కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రామణ తిరుపతిరెడ్డి, నాగూర్ యాదవ్ మండల సచివాలయ కన్వీనర్ పోల్లా సుబ్రమణ్యం సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, దాదా సోమయ్య కంకణపాడు సర్పంచ్ తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఇంట సంక్షేమ పథకాలు

ఎంపీపీ గంగసాని లక్ష్మి హుస్సేన్‌రెడ్డి

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్రంలో ప్రతి ఇంట సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదని ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలం లోని మోపాడు పంచాయతీలో జగనన్న నువ్వే మా నమ్మకం, జగనన్న మా భవిష్యత్ కార్యక్రమాన్ని సర్పంచ్ సప్పిడి వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అర్హులందరికీ అందిస్తూ ప్రజల ఆదివాభిమానాలు పొందుతున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో అండగా నిలవాలని కోరుతూ ఇంటింటా సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ జగనన్న బొమ్మను గోడలపై అంటించారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, జెడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలినేని పర్యటన జయప్రదం చేయండి

విశాలాంధ్ర-చీమకుర్తి : మండల కేంద్రమైన చీమకుర్తిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాల్లో పాల్గొననున్న వైఎస్ఆర్ సిపి కో-ఆర్డినేటర్ ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి స్థానిక ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు మరియు చీమకుర్తి మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు ఎంపీపీ కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో తెలియజేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల రెవెన్యూ కార్యాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభోత్సవం సచివాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు సభ్యులు నందిగం సురేష్ బాబు, స్థానిక శాసనసభలో టీజేఆర్ సుధాకర్ బాబు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య పార్టీ పట్టణ అధ్యక్షులు క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి పేరం శ్రీనివాసరావు గౌస్ బాషా మంచా హరికృష్ణ పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరంపై అవగాహన

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని రెడ్డింవారిపల్లి గ్రామంలో గురువారం జననీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో టీడీపీ ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏప్రిల్ 16న జరిగే మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరంపై ఆ ఆసుపత్రి సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ కంటి పరీక్షలు చేసి కంటి ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించడం జరిగింది ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, కూడలి రోశయ్య, బాబు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.